**మారిషస్‌లో కమ్యూనిటీ ఈవెంట్‌లో ప్రవాస భారతీయులు మరియు భారతదేశ స్నేహితులను ఉద్దేశించి ప్రధాన మంత్రి ప్రసంగించారు (మార్చి 11, 2025)**

మార్చి 11, 2025

మారిషస్ ప్రధాన మంత్రి శ్రీ నవీన్‌చంద్ర రామ్‌గులాంతో పాటు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ, ట్రియానన్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో మారిషస్‌లో భారతీయ సమాజం మరియు భారతదేశ స్నేహితుల సభను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు, వృత్తినిపుణులు, సామాజిక-సాంస్కృతిక సంస్థలు మరియు వ్యాపార నాయకులతో సహా ప్రవాస భారతీయులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పలువురు మంత్రులు, పార్లమెంటు సభ్యులు, మరియు మారిషస్‌కు చెందిన ఇతర ప్రముఖులు హాజరయ్యారు.

2. ప్రధాన మంత్రి మోదీకి స్వాగతం పలుకుతూ మారిషస్ ప్రధాని రామ్‌గులాం మారిషస్ దేశపు అత్యున్నత పౌర పురస్కారం 'గ్రాండ్ కమాండర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ది స్టార్ అండ్ కీ ఆఫ్ ది ఇండియన్ ఓషియన్ [G.C.S.K]' ను జాతీయ దినోత్సవ వేడుకల సందర్భంగా భారతదేశ ప్రధానికి అందిస్తున్నట్లుగా పేర్కొన్నారు. ఈ అసాధారణమైన గౌరవానికి ప్రధాన మంత్రి ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

3. తన ప్రసంగంలో, ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ మారిషస్ ప్రధాని చూపుతున్న అభిమానం మరియు స్నేహానికి మరియు ఇరుదేశాల మధ్య ఉన్న ప్రత్యేక సంబంధాలను బలోపేతం చేయడానికి ఆయన అందిస్తున్న సహకారానికి ధన్యవాదాలు తెలిపారు. ఒక ప్రత్యేక చర్యగా, ప్రధాన మంత్రి రామ్‌గులాం మరియు ఆయన సతీమణి శ్రీమతి వీణా రామ్‌గులాం ప్రధాని మోదీ OCI కార్డులను అందించారు. మారిషియన్ ప్రజలకు వారి జాతీయ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రధాన మంత్రి రెండు దేశాల చారిత్రక ప్రయాణాన్ని గుర్తు చేసుకున్నారు. మారిషస్ స్వాతంత్ర్యం కోసం పోరాడిన సర్ సీవోసాగర్ రామ్‌గులాం, సర్ అనిరుద్ధ్ జగన్నాథ్, మణిలాల్ డాక్టర్ మరియు ఇతరులకు ఆయన నివాళి అర్పించారు మరియు మారిషస్ జాతీయ దినోత్సవ వేడుకలకు ప్రధాన అతిథిగా హాజరు కావడం తనకి లభించిన గొప్ప గౌరవం అని పేర్కొన్నారు. రెండు దేశాల ప్రజల మధ్య సన్నిహిత సంబంధాలకు ఆధారమైన ఉమ్మడి వారసత్వం మరియు కుటుంబ సంబంధాలను ప్రముఖంగా పేర్కొంటూ, మారిషస్‌లో భారతీయ మూలాలు ఉన్న సమాజం వారి సాంస్కృతిక మూలాలను కాపాడుకున్న మరియు పెంపొందించుకున్న తీరును ప్రధాన మంత్రి ప్రశంసించారు. ఈ బంధాన్ని మరింత బలోపేతం చేయడానికి, మారిషస్‌లో భారతీయ మూలాలు ఉన్న ఏడవ తరానికి చెందిన వ్యక్తులకు OCI కార్డుల కోసం ప్రత్యేక మినహాయింపు ఇవ్వబడింది. గిర్మిటియా వారసత్వాన్ని పెంపొందించడానికి భారతదేశం అనేక కార్యక్రమాలకు మద్దతు ఇస్తుందని ప్రధాన మంత్రి పేర్కొన్నారు.

4. మారిషస్‌కు సన్నిహిత అభివృద్ధి భాగస్వామిగా ఉండడం భారత్‌కు గర్వకారణం అని ప్రధానమంత్రి పేర్కొన్నారు. భారతదేశం-మారిషస్ ప్రత్యేక సంబంధాలు భారతదేశం యొక్క సాగర్ విజన్ మరియు దక్షిణార్థ గోళ దేశాలలో దాని సంబంధాలలో కీలక పాత్ర పోషించాయని ఆయన వివరించారు. వాతావరణ మార్పు యొక్క ఉమ్మడి సవాలును పరిష్కరించడం గురించి మాట్లాడుతూ, అంతర్జాతీయ సౌర కూటమి మరియు గ్లోబల్ బయోఫ్యూయల్స్ అలయన్స్ కార్యక్రమాలలో మారిషస్ భాగస్వామ్యాన్ని ఆయన ప్రశంసించారు. ఈ సందర్భంగా, ప్రధాన మంత్రి ఏక్ పేడ్ మా కే నామ్ (ప్లాంట్4మదర్) కార్యక్రమం గురించి కూడా ప్రముఖంగా పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో భాగంగా చారిత్రాత్మక సర్ సీవోసాగర్ రామ్‌గులాం బొటానిక్ గార్డెన్ వద్ద ఆ రోజు ఉదయం ఆయన ఒక మొక్కను నాటారు. ప్రధాన మంత్రి పూర్తి ప్రసంగాన్ని ఇక్కడ చూడవచ్చు.

5. ఇందిరా గాంధీ సెంటర్ ఫర్ ఇండియన్ కల్చర్ (IGCIC)), మహాత్మా గాంధీ ఇన్‌స్టిట్యూట్ (MGI) మరియు అన్నా మెడికల్ కాలేజ్ కి చెందిన కళాకారులు ఆకర్షణీయమైన సాంస్కృతిక కార్యక్రమాన్ని ప్రదర్శించారు.

పోర్ట్ లూయిస్

మార్చి 11, 2025